


మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

రాయలసీమ

కర్నూలు | అనంతపురం

చిత్తూరు | కడప




# సామాజిక విప్లవ జ్యోతి మహాత్మా పూలే

## - జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్

**చిత్తూరు, ఏప్రిల్ 11 (మనసులో మాట):** సమాజంలోని అణగారిన వర్గాలు, మహిళల అభ్యున్నతి కోసం రెండు వందల ఏళ్ల క్రితమే అలుపెరగని పోరాటం చేసిన మహాత్మా జ్యోతిబా పూలే భావితరాలకు ఆదర్శప్రాయుడని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో శనివారం పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... 1848లో దేశంలోనే మొదటిసారిగా బాలికల పాఠశాలను తన సతీమణి సావిత్రిబాయి పూలేతో కలిసి స్థాపించి మహిళా విద్యకు జీవం పోసిన మహనీయుడు పూలే అని కొనియాడారు. అప్పటి సమాజంలో నెలకొన్న కుల వివక్షత, అంటరానితనం, మూఢనమ్మకాలపై ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. అంతకుముందు జేసీ పీసీఆర్ సర్కిల్ వద్ద గల పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కూడా పూలేను తన గురువుగా ప్రకటించుకున్నారని, ఆయన బాటలో అందరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపి అధ్యక్షుడు షణ్ముఖ రెడ్డి, మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి షణ్ముగం, బీసీ సంక్షేమ శాఖ అధికారి రబ్బానీ భాష, వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముగ రెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శి సునీల్ చౌదరి, వడ్డెర సంఘం అధ్యక్షుడు రవీంద్ర రాజు, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు దయాకర్, బీసీ నాయకులు శివకుమార్, ప్రసాద్, గోపి, హేమావతి, లావణ్య, సుమిత్ర, కుసుమ, మునస్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెప్పినవన్నీ చేసి చూపుతాం

## రోడ్లు,ఇరిగేషన్,నీరు మూడు అంశలపై ప్రత్యేక దృష్టి - సమస్యల పరిష్కారానికే మీ ఊరికి - మీ ఎమ్మెల్యే కార్యక్రమం



**పలమనేరు ఏప్రిల్ 11( మనసులో మాట) :** ఎన్నికలకు ముందు ప్రజలకు చెప్పిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అన్నింటిని తప్పక చేసి చూపుతామని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. మీ ఊరికి – మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన వీ.కోట మండలంలోని బోయ చిన్నాగానపల్లి, చింతమాకులపల్లి పంచాయతీల పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తొలుత చింతమాకులపల్లి నుంచి కార్యక్రమాన్ని ప్రారంభించి కుదవగడ్డ,కే.గొల్లపల్లిలలో పర్యటించి రూ. 9లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డుతో పాటు విల్లుపురం హైవే నుంచి సుద్దల కుప్పం – ఎస్. బండపల్లి వయా కే.గొల్లపల్లి వరకు రూ. 1.30 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతమాకుల పల్లి గ్రామానికి చెందిన అజ్జప్ప గారి అనిల్ కుటుంబం వైకాపాను వీడి ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరారు. అనంతరం పసలమంద, కాంచిమిట్టపల్లి గ్రామాలలో ఆయన పర్యటించి ప్రజా సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. అక్కడి అంగన్వాడీ కేంద్రాలతో పాటు పాఠశాల భవనాలను ఆయన పరిశీలించారు. అదేవిధంగా పాఠశాలలో అందుతున్న మధ్యాహ్న భోజన పథకంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బోయ చిన్నాగానపల్లె పంచాయతీలోని బోయ చిన్నాగానపల్లి,నాయకనేరి, లింగాపురం, కొత్తూరు, కడత నాయన పల్లి, బొమ్మనపల్లిలలో సైతం ఆయన పర్యటన సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారము గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను తెలుసుకొని త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రధానంగా గ్రామాలకు రోడ్లు, ఇరిగేషన్ ద్వారా చేపట్టాల్సిన పనులు, ప్రతి గ్రామానికి నీరు అందించడంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. తద్వారా హార్టికల్చర్ కు సంబంధించిన పంటల సాగును పెంచుకునేందుకు వీలుంటుందన్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో పలువురు తమ వ్యక్తిగత సమస్యలతో పాటు గ్రామాలలో మౌళిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రాలు అందజేశారు. వాటిలో కొన్నింటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చొరవ చూపారు. ఈ కార్యక్రమాలలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, బాలాజీ కోఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్వీ బాలాజీ, టీడీపీ మండల నాయకులు రామచంద్ర నాయుడు, రంగనాథ్, రాంబాబు,ఈశ్వర్ గౌడ్, సోమశేఖర్, ధీరజ్, శభరీష్, మురుగేష్, జనార్దన్ మైనారిటీ నాయకులు అక్మల్, రూహుల్లా, ఉమర్ లతో పాటు బోయ చిన్నాగనపల్లి నాయకులు సుబ్రహ్మణ్యం, గజేంద్ర నాయుడు, భక్త వత్సలం, సీఎల్ సుబ్రహ్మణ్యం, వెంకటేష్ చౌదరి, మణి రావ్, చింతమాకులపల్లి పంచాయతీ నాయకులు సతీష్, శివశంకర్, బాబు, మాధవ, చిట్టి రెడ్డి, జనసేన నాయకులు దిలీప్, బాబు, నాగరాజు, బిజెపి నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరిలో మనబడి జ్ఞాన బాట ర్యాలీ

**నెల్లూరు, ఏప్రిల్ 11( మనసులో మాట) :** నెల్లూరు జిల్లా ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఓ నారాయణ ఆధ్వర్యంలో మనబడి జ్ఞానబాట ర్యాలీ కార్యక్రమం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ వరకు నిర్వహించారు. ఉదయగిరి బస్టాండ్ సెంటర్ నందు విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కలిసి మానవహారం నిర్వహించి స్లొగన్స్ ఇస్తూ ప్రభుత్వ పాఠశాలలలో ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాల గురించి, ప్రభుత్వ పాఠశాలలలో చదివి ఉన్నత స్థానాలలో ఉన్న వారి గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మనబడి జ్ఞాన బాట కార్యక్రమం ప్రారంభించిందని,ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం తొలి అడుగు మన ప్రభుత్వ బడిలో అనగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలలో చేర్చడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అందజేయుచున్న సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్, తల్లికి వందనం, డొక్కా సీతమ్మ మధ్యాహ్నం బడి భోజన పథకం, మనబడి మన భవిష్యత్తు, పూర్తిస్థాయి డిజిటల్ విద్యాబోధన, రవాణా భత్యము, భవిత కేంద్రాలు, పాల్ ల్యాబ్ సౌకర్యం పథకాల గురించి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలియజేశారు.



# ఘనంగా పూలే జయంతి

పలమనేరు ఏప్రిల్ 11 (మనసులో మాట) :జ్యోతిబాపూలే జయంతి వేడుకలు పలమనేరులో శనివారం ఘనంగా జరిగాయి. వీకోట మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించిన జయంతి వేడుకలలో పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతిబా చిత్రపటానికి పూజలు చేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతిబాపూలే సేవలను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆర్ వి బాలాజీ, రాజన్న, రామచంద్ర నాయుడు, రాంబాబు, రంగనాథ్, సోమశేఖర్, ధీరజ్ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిని అంతమొందిస్తామని

# రప్ప రప్ప బ్యాచ్ హల్చల్



ధర్మవరం ఏప్రిల్ 11 (మనసులో మాట) వైసీపీకి చెందిన “రప్ప రప్ప బ్యాచ్” లో భాగంగా, కేతిరెడ్డి అనుచరుడు దేవరపల్లి ఓబులరెడ్డి సోషల్ మీడియాలో చిలకం మధుసూదన్ రెడ్డిని అంతమొందిస్తామని పోస్టులు చేయడం హేయమైన చర్య అని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఘటనపై చిలకం మధుసూదన రెడ్డి స్పందించి స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, సీఐ ప్రభాకర్ గౌడ్ కి ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియా ముఖంగా మాట్లాడుతూ, నాపై వచ్చిన బెదిరింపులు వైసీపీ నాయకత్వం ప్రోత్సాహంతోనే జరుగుతున్నాయని ఆరోపించారు. తనను వచ్చే పుట్టినరోజుకే అంతమొందిస్తామని, రేగాటిపల్లిలో ఫ్యాక్షన్ పున ప్రారంభిస్తామని సోషల్ మీడియాలో వచ్చిన వ్యాఖ్యలను తీవ్రంగా తాము ఖండిస్తున్నామని తెలిపారు.మేము అధికారంలో ఉన్నా లేకపోయినా ఎప్పటికీ మాదే ఆధిపత్యం అని గతంలో రాజారెడ్డిని కుక్కను కొట్టినట్టు కొట్టామని ఇప్పుడు అధికారం లేకున్నా అదే రిపీట్ అవుతుందని వారి హెచ్చరించారని తెలిపారు. ఇటువంటి వ్యాఖ్యలు సమాజంలో అశాంతి కలిగించేలా ఉన్నాయని అన్నారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వారి కనుసన్నల్లోనే ఈ వ్యవహారం నడుస్తోందని ఆరోపించారు. ఈ కుట్ర వెనుక ఉన్న పాత్రధారులను, సూత్రధారులను గుర్తించి, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ విషయాన్ని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ దృష్టికి కూడా తీసుకెళ్లానన్నారు. అలాగే ప్రజలు ఇప్పటికే వైసీపీ పార్టీకి తగిన బుద్ధి చెప్పారని, భవిష్యత్తులో ప్రజలు మీ పార్టీని నామరూపాలు లేకుండా చేస్తారని వారు హెచ్చరించారు.




## విఎస్‌యు లో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

**సర్వేపల్లి /వెంకటాచలం ఏప్రిల్ 11 (మనసులో మాట)..** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్3 ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావులి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, మహిళా విద్యాభివృద్ధి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. పూలే ఆలోచనలు నేటి సమాజానికి మార్గదర్శకమని, యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.హెచ్. విజయ మాట్లాడుతూ.. సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ కోసం పూలే చేసిన సేవలు ఎంతో గొప్పవని తెలిపారు. ఆయన చూపిన మార్గం నేటి యువతకు ఆదర్శమని, విద్యార్థులు సమాజ సేవలో చురుకుగా పాల్గొంటూ పూలే ఆశయాలను సాధించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. సమానత్వం, విద్యా హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం ఎంతో ప్రేరణాత్మకమన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, సిబ్బంది, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ్ శంకర్ అల్లం ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు, మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**పలమనేరు ఏప్రిల్ 11 (మనసులో మాట):** స్థానిక ఏటీఎం సర్కుల్ వద్ద బీసీ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు అద్దంకి రమణమూర్తి ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 200 వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. సమాజంలోని అసమానతలు రూపుమాపి అణగారిన వర్గాల కోసం అలుపెరగని పోరాటం చేసిన మహాయోధుడు విద్య కోసం, బాల్యవివాహాలను నిర్మూలన చేయుటకు స్త్రీ విద్య కోసం తన భార్య సావిత్రిబాయి పూలే ద్వారా పాఠశాల నెలకొల్పి విద్యాభివృద్ధికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, అర్బన్ సీఐ మోహన్ రెడ్డి జిల్లా అధ్యక్షులు పూలే గోవిందస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులుగడదేశి వెంకటరమణ,జిల్లా కార్యదర్శి దేరంగుల సుబ్రహ్మణ్యం, లక్ష్మీపతి యాదవ్, ఆనంద్ గౌండర్, నంజుండప్ప,టిడిపి పట్టణ అధ్యక్షులు కుట్టి, సరస్వతి కేఫ్ రూపేష్, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి గిరి, గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్, ఈడిగ సంఘం జిల్లా అధ్యక్షులు దీపికా కృష్ణమూర్తి గౌడ్, త్యాగరాజుల శెట్టి, అశోక్ కుమార్, ఉదయ్ కుమార్, విజయ్ గౌండర్, బాలాజీ యాదవ్, బాలసుబ్రమణ్యం, రెడ్డప్ప, ఎల్లప్ప, శ్రీనివాసులు, మెకానిక్ రవి, నాగరాజు గౌడ్, మొదలగు బీసీ నాయకులు చిత్రపటానికి పూజలు నిర్వహించారు. అనంతరం ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని భారీ ఎత్తున చేపట్టారు.

## పలమనేరు మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షణ్

# బ్రాండ్ అంబాసిడర్‌గా టి.ఎల్. నరసింహులు నియామకం

### - ఘనంగా సన్మానించిన పి.పి.ఎస్, ఎన్జీఓ సంఘం



**పలమనేరు ఏప్రిల్ 11 (మనసులో మాట):** పలమనేరు మున్సిపాలిటీ "స్వచ్ఛ సర్వేక్షణ్ బ్రాండ్ అంబాసిడర్‌గా పలమనేరు పరిరక్షణ సమితి ( పి పి ఎస్ ) అధ్యక్షుడు టి.ఎల్. నరసింహులు నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక ఎన్జీఓ హోమ్‌లో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మున్సిపాలిటీని పరిశుభ్రతలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రజల్లో అవగాహన పెంచేందుకు మున్సిపల్ అధికారులతో కలిసి అంకితభావంతో పని చేస్తానని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పలమనేరు పరిరక్షణ సమితి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన పలమనేరు శాసనసభ్యులు ఎన్. అమరనాథ రెడ్డి, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ (ఆర్.డి.ఓ భవాని) , మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి లకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్జీఓ సంఘం అధ్యక్షుడు ఆనందబాబు, పి.పి.ఎస్ ప్రధాన కార్యదర్శి వి. నారాయణ, కార్యవర్గ సభ్యులు రామచంద్ర, సన్నీ రాజు, రాఘవయ్య, శ్రీపురం సీతారామయ్య, పొన్ముడి, రెడ్డెప్ప నాయుడు, నాగప్ప, జగన్నాథ్, కృష్ణమూర్తి, వెంకటేశ్వర్లు, దొరస్వామి, సాంబయ్య, వీరభద్ర గౌడు తదితరులు పాల్గొన్నారు. నరసింహులు గారి నియామకం పట్ల వారంతా హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన ఆధ్వర్యంలో పట్టణంలో ప్రజల కోరి మంచి కార్యక్రమాలు జరగాలని ఆకాంక్షించారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి "మహాత్మా జ్యోతిరావు పూలే"- కాకాణి



**సర్వేపల్లి/ వెంకటాచలం ఏప్రిల్ 11 (మనసులో మాట)..** అణగారిన వర్గాల ఆశాజ్యోతి "మహాత్మా జ్యోతిరావు పూలే అని మాజీ మంత్రి వర్యులు, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు"డా"కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. భారత సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల విద్యా ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే 200 వ జయంతి సందర్భంగా శనివారం నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్య లేకపోతే మతి పోతుంది.. మతి లేకపోతే నీతి పోతుంది.. నీతి లేకపోతే అభివృద్ధి ఆగిపోతుంది." మహాత్మ జ్యోతిరావు పూలే చెప్పిన గొప్పమాటలు మన అందరికీ ఆదర్శ మన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే, నాటి సమాజంలో నెలకొన్న కుల వివక్షను, అంటరానితనాన్ని రూపుమాపేందుకు తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు తెలిపారు.కేవలం మాటలతో సరిపెట్టకుండా, ఆచరణలో చూపిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే మహిళలకు విద్య అందని ఆ రోజుల్లో, తన భార్య సావిత్రిబాయి పూలేకు స్వయంగా చదువు నేర్పి, ఆమెను దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దిన మహోన్నత నేత అన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారని తెలిపారు.సమాజంలో సమానత్వం కోసం, పీడిత ప్రజల హక్కుల కోసం 1873లో 'సత్యశోధక్ సమాజ్' (సత్య అన్వేషకుల మండలి)ను మహాత్మ జ్యోతిరావు పూలే స్థాపించడం జరిగిందన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే కేవలం కుల వివక్షపైనే కాకుండా, రైతుల కష్టాలపై, వారిపై జరుగుతున్న దోపిడీపై 'గులాంగిరి', 'రైతు బిడ్డ' వంటి గ్రంథాల ద్వారా ప్రజలను చైతన్య పరిచారన్నారు. అట్టడుగు వర్గాలకు ఆత్మగౌరవాన్ని ప్రసాదించిన పూలేను 1888లో ప్రజలు 'మహాత్మా' అని బిరుదుతో సత్కరించారన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సైతం మహాత్మ పూలేను తన గురువుగా భావించడం విశేషం మన్నారు.నేటి విద్యా విధానంలో మార్పులు, మహిళా సాధికారత వెనుక మహాత్ముడు పూలే వేసిన పునాదులు ఉన్నాయన్నారు.భారతదేశ సామాజిక ముఖచిత్రాన్ని మార్చిన మహాత్మ జ్యోతిరావు పూలే మహనీయుడి ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి తెలిపారు. ఈ కార్యక్రమంలోవైఎస్ఆర్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంశీ, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పూజిత, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే అణగారిన వర్గాల విముక్తి

### - జిల్లా టీడీపీ అధ్యక్షులు షణ్ముగం రెడ్డి



**చిత్తూరు, ఏప్రిల్ 11 (మనసులో మాట):** సమాజంలో అణగారిన వర్గాలకు 'విద్య' అనే ఆయుధాన్ని అందించి, చీకట్లను చెరిపేసిన మహోన్నత విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు చెక్కుడుకుప్పం షణ్ముగం రెడ్డి కొనియాడారు. శనివారం చిత్తూరు పార్లమెంటు పార్టీ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా షణ్ముగం రెడ్డి మాట్లాడుతూ... పూలే ఒక వ్యక్తి కాదు, ఒక ఉద్యమమని.. కులవ్యవస్థను ఎదిరించి సమానత్వ దీపాన్ని వెలిగించిన సమాజ నిర్మాణ శిల్పి ఆయన అని పేర్కొన్నారు. మహిళా విద్య కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని కొనియాడారు. జీజేఎం ఫౌండేషన్ చైర్మన్ చెన్నకేశవలునాయుడు మాట్లాడుతూ.. పూలే చూపిన మార్గంలో నడిస్తేనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్రకుమార్ మాట్లాడుతూ.. పూలే ఆలోచనలు సమానత్వానికి పునాది అని పేర్కొన్నారు. చుడా ఛైర్ పర్సన్ కఠారి హేమలత మాట్లాడుతూ... మహిళా విద్యకు పునాది వేసిన సంస్కర్త పూలే అని స్మరించుకున్నారు. టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్ చౌదరి మాట్లాడుతూ... యువత పూలే ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఏ.ఎస్. మనోహర్, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ సీ.ఎం.టీ తాగారాజన్, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వి. వెంకటేష్ యాదవ్, పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, పార్లమెంట్ కార్యదర్శి కె. ధరణిప్రకాష్, పట్టణ అధ్యక్షులు నరేష్ కుమార్, రూరల్ అధ్యక్షులు రఘు, నగర ఉపాధ్యక్షులు వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి పచ్చప్ప, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఫిరోజ్ ఖాన్, రాణి, మాజీ కార్పొరేటర్ ఈశ్వర్, కంద, ప్రభుత్వ ఆసుపత్రి డెవలప్‌మెంట్ సభ్యురాలు అరుణ, వాణిజ్య విభాగ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, సంతపేట యూనిట్ ఇన్‌చార్జ్ చందు, ఈడిగ సాధికార కమిటీ సభ్యులు రెడ్డప్ప, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మవరం నియోజకవర్గంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పర్యటన

## 13, 14 తేదీల్లో విస్తృత పర్యటన నిర్వహించనున్నట్లు మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు

**ధర్మవరం ఏప్రిల్ 11 (మనసులో మాట)** .. ధర్మవరం నియోజకవర్గంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్, ఏప్రిల్ 13 , 14 తేదీల్లో విస్తృత పర్యటన నిర్వహించనున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూఈ పర్యటనలో భాగంగా వివిధ పార్టీ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాలు సేవా కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 13 సోమవారం ఉదయం 9:30 గంటలకు బత్తలపల్లి మండల కేంద్రంలోని ఆర్కె (=ఖ) ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బీజేపీ ప్రశిక్షణ కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు అని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12:00 గంటలకు తాడిమర్రి మండలం, పత్రపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద నిర్వహించే బీజేపీ ప్రశిక్షణ కార్యక్రమంలో పాల్గొంటారు అని తెలిపారు. తర్వాత సాయంత్రం 4:00 గంటలకు ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తారు అని తెలిపారు. అదేవిధంగా ఏప్రిల్ 14 మంగళవారం ఉదయం 9:00 గంటలకు అంబేద్కర్ జయంతి సందర్భంగా ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి నివాళు లర్పిస్తారు అని తెలిపారు. అనంతరం ఉదయం 10:00 గంటలకు ధర్మవరం మార్కెట్ యార్డ్‌లో పదవ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు అని తెలిపారు. తర్వాత మధ్యాహ్నం 12:30 గంటలకు బత్తలపల్లి మండల కేంద్రంలో ఎస్సీ లబ్ధిదారులకు సోలార్ ప్యానెల్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్యానెల్లు అందజేస్తారు అని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 3:00 గంటలకు ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని సందర్శించి రోగులకు అందుతున్న వైద్యసేవలను పరిశీలిస్తారు అని తెలిపారు. ఈ రెండు రోజుల పర్యటనలో మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రజల సమస్యలు తెలుసుకుని, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వారు తెలిపారు.



## కంటి వైద్య శిబిరం పరిశీలించిన ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు

### - డాక్టర్ సంకారపు నర్సింహులు

**ధర్మవరం ఏప్రిల్ 11 (మనసులో మాట)..** ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ తరపున పట్టణంలోని పోతుకుంట మాతా శిశు కేంద్రములో జరుగుతున్న శంకర నేత్రాలయ చెన్నై వారి ఆధ్వర్యంలో జరుగుతున్న కంటి వైద్య శిబిరమును పరిశీలించడం జరిగిందని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ ఎస్. నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి శుక్లములు గల వారిని నిర్ధారించి వారిని ఆపరేషన్కు సిద్ధం చేయడం జరుగుతోందని తెలిపారు. ఇతర జబ్బులతో బాధపడుతున్న వారిని చెన్నైలోని ఆసుపత్రిలో చికిత్స చేయడం జరుగుతోందని తెలిపారు. కంటి శుక్లము గల వారికి శిబిరమునందే సంచార వాహనంలోని ఆపరేషన్ థియేటర్ నందు సస్కసికిత్సలు నిర్వహించడం జరిగిందన్నారు. తదుపరి మందులిచ్చి రెండు గంటలలో వారి వారి ఇండ్లకు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు పుల్లయ్య పాల్గొన్నారు.

## పూలే గొప్ప సంఘ సంస్కర్త

### - అడిషనల్ ఎస్పీ రాజశేఖర్



**చిత్తూరు, ఏప్రిల్ 11 (మనసులో మాట):** కుల వివక్ష నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని అడిషనల్ ఎస్పీ ఎస్.ఆర్. రాజశేఖర్ రాజు కొనియాడారు. జిల్లా సాయుధ దళం కార్యాలయంలో శనివారం పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ... 1848లో సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల కోసం దేశంలోనే తొలి పాఠశాలను స్థాపించిన ఘనత ఆయనదేనన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం 'సత్యశోధక్ సమాజ్' స్థాపించారని, ఆయన రచించిన 'గులాంగిరి', 'సార్వజనిక సత్యధర్మ' వంటి గ్రంథాలు నేటికీ మార్గదర్శకాలని పేర్కొన్నారు. వితంతువుల కోసం గృహాలను, బాలహత్య ప్రతిబంధక గృహాలను స్థాపించి సామాజిక విప్లవానికి నాంది పలికారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీలు మహబూబ్ బాష, చిన్ని కృష్ణ, ఆర్ఐలు సుధాకర్, వీరేష్, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# చిత్తూరులో జరిగే ఏఐటియుసి జిల్లా 14 వ మహాసభలకు తరలి రండి

## - ఏఐటీయూ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు పిలుపు

**పలమనేరు ఏప్రిల్ 11 (మనసులో మాట) :** ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటియుసి చిత్తూరు జిల్లా 14 వ మహాసభలు జయప్రదం కావాలని కాంక్షిస్తూ శనివారం పలమనేరు మహాత్మా గాంధీ పార్క్ లో ఏఐటీయూసీ,పలమనేరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మంజునాథ్ బాబు, శ్రీనివాసన్ నాయకత్వంలో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు మాట్లాడుతూ.... ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటియుసి చిత్తూరు జిల్లా 14 వ మహాసభలు జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరం జరుగుతున్నాయని ఈ మహాసభల్లో జిల్లా వ్యాప్తంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలుపైన విధుల్లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన నిత్యవసర వస్తువులకు అనుగుణంగా వేతనాలు పెంచాలని



ప్రతి కార్మికునికి ప్రావిడెంట్ ఫండ్ ఈఎస్ఐ అమలు చేయాలని కార్మికులు సాధించుకున్న చట్టాలను హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నందుకు వ్యతిరేకంగా 19 వ తేదీన చిత్తూరు నగరం లో జరిగే 14 వ మహాసభలకు తరలి వచ్చి జరగనున్న మహాసభల్లో చర్చించి పోరాటానికి కార్మిక వర్గం సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు చెన్నకేశవులు,బుర్ర మంజునాథ, మున్సిపల్ నాయకులు టి.శ్రీనివాసన్, హెచ్.బాబు , ఎం.మురళీమోహన్, కే.గోపి, కె.రమేష్, ఏం.మహేష్, ఏ.గురప్ప, అరుణ, అంగన్వాడి యూనియన్ నాయకులు శాంతి కూల్ సప్లై సివిల్ సప్లై అనాలి ఫుల్ మూవీ సప్లై ఫుల్ సప్లై అమాలీ యూనియన్ నాయకులు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

# కార్డెన్ సెర్చ్ నిర్వహించిన ఇన్చార్జ్ డిఎస్పి నర్సింగప్ప

**ధర్మవరం ఏప్రిల్ 11 (మనసులో మాట)** .. పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ, కేతిరెడ్డి కాలనీలలో ఇంచార్జ్ డిఎస్పి నర్సింగప్ప ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ నాగేంద్రప్రసాద్, టూ టౌన్ సిఐ రెడ్డప్ప తోపాటు సిబ్బంది కలిసి కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ డిఎస్పి నర్సింగప్ప మాట్లాడుతూ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు నేరాల నియంత్రణలో భాగంగా ఈ కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. కాలనీలో నీ అనుమానితుల ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు పాత నేరస్తులకు కౌన్సిలింగ్



నిర్వహించామని తెలిపారు. డిఎస్పి మాట్లాడుతూ మారన ఆయుధాలు, గంజాయి వాటికి దూరంగా ఉండాలని, రాష్ట్రాల నుంచి దొంగతనాలు, హత్యలు చేసి ఈ కాలనీలో నివాసం ఉంటున్నారని తెలిపారు. ఈ కాలనీకి చెడ్డపేరు వస్తుందని, ఇప్పటికైనా గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మహిళలకు పురుషులకు అర్థగంట పాటు చట్టము దాని ఉపయోగాలు గూర్చి వివరించారు. ఎటువంటి ఆధారాలు లేని 25 ద్విచక్ర వాహనాలను వారు స్వాధీన పరుచుకున్నారు. పైన పత్రాలు చూపించి ద్విచక్ర వాహనాలను తీసుకొని పోవాలని తెలిపారు. గొడవలు మీ జీవితాన్ని నాశనం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్, టూ టౌన్ వన్ సిబ్బంది పాల్గొన్నారు.



### ప్రభుత్వ సబ్సిడీ ద్వారా

## మామిడి కవర్స్ పంపిణీ

**వెదురుకుప్పం, ఏప్రిల్ 11 (మనసులో మాట):** వెదురుకుప్పం మండలం వెదురుకుప్పం రైతు భరోసా కేంద్రంలో హార్టికల్చర్ అధికారి లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో మామిడి కాయల కవర్స్ ను ప్రారంభించిన టిడిపి మండల అధ్యక్షులు మోహన్ మురళి ఈ కార్యక్రమంలో మోహన్ మురళి మాట్లాడుతూ కవర్ రెండు రూపాయలు ప్రభుత్వం ఒక రూపాయి అందిస్తుందని అని తెలిపారు రైతుల ఒక రూపాయి చెల్లించి కవర్లను పొందవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యనిర్వాక కార్యదర్శి చెంగల్రాయిరెడ్డి, నియోజకవర్గ టిఎన్టిసి అధ్యక్షులు బాబు నాయుడు, క్లస్టర్ త్రీ కన్వీనర్ చంద్రబాబు రెడ్డి క్లస్టర్ ఫోర్ కన్వీనర్ రమణ రెడ్డి,కన్వీనర్ లు రాజశేఖర్ వర్మ,భాస్కర్ రెడ్డి, తిరుమలరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటాద్రి నాయుడు,అనిల్,ఏఎంసి డైరెక్టర్ బాలాజీ రెడ్డి,ఏఎంసి రెడ్డి మాధవనాయుడు, శ్రీరాములునాయుడు, నాగరాజురెడ్డి,ఏఎంసి రెడ్డి,రైతు సేవ కేంద్రం సిబ్బంది పి కావ్య, ఎస్ పవిత్ర, ధనలక్ష్మి, కే నరేష్, బేలప్ప, కే జాహ్నవి,రజిత, రైతులు పాల్గొన్నారు

### మంత్రి సత్య కుమార్ యాదవ్ కృషితో

## ఆరోగ్య సేవలకు విశేష స్పందన

**- నాలుగవ రోజు విజయవంతం**



**ధర్మవరం ఏప్రిల్ 11 (మనసులో మాట)..** మంత్రి సత్య కుమార్ యాదవ్ కృషితో ఆరోగ్య సేవలకు విశేష స్పందన నాలుగవ రోజు కూడా విజయవంతం అయిందని మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సత్య కుమార్ యాదవ్, అమలు చేస్తున్న కార్యక్రమాలు క్రమంగా ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు.మంత్రి ప్రణాళికాబద్ధమైన చర్యల భాగంగా సంస్కృతి సేవా సమితి సహకారంతో, ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శంకర నేత్రాలయ ఆధ్వర్యంలో మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ద్వారా ధర్మవరం పోతుకుంట ఏరియా ఆసుపత్రిలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ముందుగానే పరీక్షలు చేయించుకోవడం వల్ల మంచి ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు. నాలుగో రోజు నిర్వహించిన పరీక్షల్లో మొత్తం 221 మంది రోగులు పాల్గొనగా, అందులో 30 మందిని కంటిశుక్లం శస్త్రచికిత్సలకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ ఎంపికైన వారికి ఏప్రిల్ 12 నుండి 16 వరకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదనంగా వివిధ రకాల దృష్టి లోపాలతో బాధపడుతున్న 25 మందిని మెరుగైన వైద్యం కోసం చెన్నైలోని బేస్ హాస్పిటల్‌కు రిఫర్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ శిబిరం కొనసాగుతున్న కొద్దీ ప్రజల్లో అవగాహన పెరుగుతోందని, ముఖ్యంగా వృద్ధులు పెద్ద సంఖ్యలో వచ్చి పరీక్షలు చేయించుకుంటున్నారని తెలిపారు. ఈనెల 14వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని, కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలి

### సీపీఐ పాదయాత్రకు వైఎస్సార్‌సీపీ మద్దతు - కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి



**బత్తలపల్లి ఏప్రిల్ 11 (మనసులో మాట )..** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలం లింగారెడ్డి పల్లి గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని కోరుతూ సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్రకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ శాసనసభ్యులు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సంఘీభావం తెలిపారు. అనంతపురం నుండి బండ్లపల్లి వరకు కొనసాగుతున్న ఈ పాదయాత్రలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణతో కలిసి ఆయన పాల్గొని కార్మికులకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, కార్మికులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్రకు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు ఉపాధి కల్పించడంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ పథకం ద్వారా లక్షలాది మంది గ్రామీణ కార్మికులు తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. పథకాన్ని నిర్వీర్యం చేసే విధానాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పనులు తగ్గించడం, వేతనాల చెల్లింపులో జాప్యం వంటి అంశాలు కార్మికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.

కార్మికులకు సమయానికి పని కల్పించడం మాత్రమే కాకుండా, చేసిన పనికి తక్షణమే వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పాత నిబంధనలను కొనసాగిస్తూ, పనిదినాలను పెంచాలని, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు విస్తృతంగా చేపట్టాలని సూచించారు. చెరువుల పునరుద్ధరణ, పంటకాలువల శుభ్రత, గ్రామీణ రహదారుల అభివృద్ధి, వనరుల సంరక్షణ వంటి పనులు ఉపాధి హామీ పథకం ద్వారా చేపడితే గ్రామీణాభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గకుండా కేంద్ర ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కోరారు. ఉపాధి హామీ పథకం రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, కూలీల జీవనోపాధికి భరోసా కల్పిస్తోందని తెలిపారు. ఈ పథకాన్ని బలహీనపరిచే నిర్ణయాలను వెనక్కి తీసుకుని, మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గ్రామీణ పేదల సంక్షేమానికి ఈ పథకం కీలకమని, దీనిని కాపాడటం అందరి బాధ్యత అని అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకాన్ని రక్షించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రలు, ఆందోళనలు కొనసాగిస్తున్నామని తెలిపారు. కార్మికులకు 100 రోజుల పనిని హామీ ఇవ్వాలని, పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పథకాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు.

ఈ పాదయాత్రలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామస్తులు పాదయాత్రకు మద్దతుగా నినాదాలు చేస్తూ తమ సంఘీభావాన్ని వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని కాపాడాలని, కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ పాదయాత్ర కొనసాగింది.

### ఎస్సీ జన సంఘం ఆధ్వర్యంలో

# మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### - జిల్లా జడ్పీ ఆవరణంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి ఘన నివాళి



**అనంతపురం, ఏప్రిల్ 11 (మనసులో మాట):** అనంతపురం లో ఎస్సీ జన సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలు అనంతపురం జిల్లా జడ్పీ ఆవరణంలో ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా అక్కడ ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షుడు దాసగానపల్లి కుల్లాయప్ప పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి, స్త్రీ విద్యా విస్తరణకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అట్టడుగు వర్గాలకు విద్యే శక్తివంతమైన ఆయుధమని నమ్మి సమాజంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన మహానుభావుడు పూలే అని పేర్కొన్నారు. మహిళల విద్య, సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం నేటికీ ఆదర్శంగా నిలుస్తోందన్నారు.సమాజంలో సమాన అవకాశాలు కల్పించడం, ప్రతి కుటుంబానికి విద్యను చేరవేయడం ద్వారానే పూలే గారికి నిజమైన నివాళి అర్పించినట్టవుతుందని తెలిపారు. పూలే గారు చూపిన సామాజిక న్యాయం, సమసమాజ నిర్మాణ మార్గంలో అందరూ నడుస్తూ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల పురోగతి కోసం ఎస్సీ జన సంఘం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.ఎస్సీ జన సంఘం జాతీయ అధ్యక్షుడు దాసగానపల్లి కుల్లాయప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని మహాత్మా జ్యోతిరావు పూలే గారిని స్మరించారు. కార్యక్రమంలో గట్టు రామాంజనేయులు, మాల్యావంతం రాంప్రసాద్, సాకే కులాయప్ప, మేకల రమేష్, ఎంఎస్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ హాకీ రాష్ట్ర జట్టుకు సత్యసాయి జిల్లా క్రీడాకారిణులు



**ధర్మవరం, ఏప్రిల్ 11 (మనసులో మాట )..** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం ఏప్రిల్ 14 నుంచి 20 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని గ్వాలియర్‌లో జరగనున్న జాతీయ స్థాయి అస్మిత జూనియర్ బాలికల హాకీ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన ప్రవిత, మధురిమాబాయి, దివ్య, హర్షిత ఎంపికయ్యారు. ఈ విషయాన్ని హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ బి. సూర్యప్రకాష్ తెలిపారు. రాష్ట్ర జట్టుకు ఎంపికైన క్రీడాకారిణులను హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ మరియు హాకీ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రటరీ బి. సూర్యప్రకాష్, హాకీ సత్యసాయి జిల్లా గౌరవ అధ్యక్షులు బండి వేణుగోపాల్, పళ్ళెం వేణుగోపాల్, జిల్లా ప్రెసిడెంట్ బీ.వి. శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్లు ఉడుముల రామచంద్ర, గౌరీ ప్రసాద్, మహమ్మద్ అస్లాం, ఊకా రాఘవేంద్ర, ట్రెజరర్ అంజన్న, జాయింట్ సెక్రటరీ అరవింద్ గౌడ్, జెన్నే చంద్రశేఖర్, డైరెక్టర్లు మారుతి ప్రసాద్, ఇర్షాద్, అమునొద్దీన్, కిరణ్ మరియు సత్యసాయి జిల్లా హాకీ కోచ్ హుస్సేన్ అభినందనలు తెలియజేశారు.

KANCHARLA మనసులో మాట సంచలన తెలుగు దిన పత్రిక

# ప్రజల భావాలను గౌరవించిన కలెక్టర్

## అంబేద్కర్ విగ్రహ మరమ్మత్తులు ప్రారంభం

### - మున్సిపల్ యంత్రాంగానికి ధన్యవాదాలు తెలిపిన బీఎస్పీ ఇన్‌చార్జి సాకే వినయ్



**ధర్మవరం ఏప్రిల్ 11 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్‌లో ఉన్న రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం దెబ్బతిన్న ఘటన ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశంగా మారింది. దళిత సంఘాలు, ప్రజాసంఘాలు, బీఎస్పీ, ఏపీ ఎంఆర్పీఎస్ నాయకులు మరియు సామాజిక కార్యకర్తలు నిరంతరం పోరాటం చేస్తూ, అవసరమైతే ప్రజల విరాళాలు సేకరించి మరమ్మత్తులు చేపడతామని హెచ్చరించడంతో ఈ అంశం తీవ్రతరమైంది. ప్రజల ఒత్తిడి, సంఘాల ఉద్యమాల నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రజల స్వరాన్ని గౌరవిస్తూ జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ శుక్రవారం ఉదయం మున్సిపల్ కమిషనర్‌కు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ స్వయంగా రంగంలోకి దిగి, ఇంజనీర్ సాయి కృష్ణ ఆధ్వర్యంలో విగ్రహ మరమ్మత్తుల పనులు వెంటనే ప్రారంభించి వేగంగా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా ధర్మవరం బహుజన సమాజ్ పార్టీ ఇన్‌చార్జి సాకే వినయ్ కుమార్ జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకున్నందుకు ఆయనను అభినందించారు. అలాగే పనులను సమర్థవంతంగా ప్రారంభించి అమలు చేస్తున్న మున్సిపల్ కమిషనర్, ఇంజనీర్ సాయి కృష్ణ మరియు మున్సిపల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఈ పరిణామం ఒక స్పష్టమైన సందేశాన్ని ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజలు ప్రశ్నిస్తే, పోరాడితేనే వ్యవస్థ కదులుతుందనే వాస్తవం మరోసారి బయటపడిందన్నారు. అంబేద్కర్ పేరు చెప్పుకుంటూ రాజకీయాలు చేసే వారు విగ్రహం దెబ్బతిన్నప్పుడు స్పందించకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. ఇకపై ఇలాంటి సమస్యలు వస్తే ప్రజలు మౌనం వహించరని, అవసరమైతే మరింత బలమైన ఉద్యమాలకు సిద్ధమని హెచ్చరించారు. ఈ మరమ్మత్తుల పనులు ఒక్కరి కృషి వల్ల కాకుండా ప్రజాసంఘాల నాయకులు, ఏపీ ఎంఆర్పీఎస్ నాయకులు మరియు బీఎస్పీ సామాజిక కార్యకర్తల సమిష్టి పోరాట ఫలితమేనని తెలిపారు. ప్రజల ఐక్యత, సంఘాల కృషి మరియు అధికారుల సమయోచిత స్పందన కలిసి వచ్చినప్పుడు మాత్రమే ఇలాంటి ఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి నాటికి పనులు పూర్తవుతుండటంతో, ఈసారి ధర్మవరం పట్టణంలో జయంతి వేడుకలను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా సామాజిక న్యాయం, సమానత్వానికి ప్రతీకగా అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కేసగాళ్ల వెంకటేష్, నిడిగల్లుదను శ్రీనివాసులు, ప్రదీప్, గణేష్ పాల్గొన్నారు.

# అఖిలపక్ష పాదయాత్ర జ్వాల



- రెండో రోజుకే ఉధృతం
- బత్తలపల్లి మండలం సంజీవపురం నుంచి కొనసాగుతున్న పోరాట యాత్ర

**బత్తలపల్లి ఏప్రిల్ 11 మనసులో మాట..** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో అఖిలపక్ష పాదయాత్ర రోజురోజుకీ వేగం పుంజుకుంటోంది. బత్తలపల్లి మండలం సంజీవపురం గ్రామం నుంచి ప్రారంభమైన ఈ యాత్ర రెండో రోజుకే ఉధృతరూపం దాల్చింది. గ్రామాలు మారుమోగేలా నినాదాలు చేస్తూ నాయకులు ముందుకు సాగుతున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని అఖిలపక్ష నేతలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జి.రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆగ్రహ స్వరాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ పాదయాత్రలో సిపిఐ జాతీయ కార్యదర్శి కే. రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పాల్గొని కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రైతు వ్యతిరేక నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా రైతు సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్రకు బలమైన మద్దతు ప్రకటించారు. 'రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు మా పోరాటం ఆగదు' అని అఖిలపక్ష నేతలు స్పష్టం చేశారు. సిపిఐ, వైసీపీ శ్రేణుల భారీ భాగస్వామ్యంతో పాదయాత్ర మరింత ఉధృతంగా కొనసాగుతుండగా రాబోయే రోజుల్లో ఈ ఉద్యమం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించే సూచనలు కనిపిస్తున్నాయి.

# ధర్మవరంలో ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### - పూలే విగ్రహాన్ని ప్రధాన కూడలికి తరలించాలని బీఎస్పీ డిమాండ్



**ధర్మవరం, ఏప్రిల్ 11 (మనసులో మాట)..** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని కాలేజ్ సర్కిల్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు కులవ్యవస్థ నిర్మూలనకు, అణగారిన వర్గాల హక్కుల కోసం జ్యోతిరావు పూలే చేసిన పోరాటం చరిత్రాత్మకమని కొనియాడారు. విద్య అందరికీ అందుబాటులో ఉండాలని, ముఖ్యంగా బాలికల విద్య కోసం ఆయన చేసిన కృషి అపారమని గుర్తుచేశారు. అలాగే సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. విగ్రహం పట్ల నిర్లక్ష్యంపై ఆగ్రహం బీఎస్పీ ధర్మవరం ఇంఛార్జ్ సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ, "పట్టణంలోని ఇతర మహనీయుల విగ్రహాలను ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేస్తూ, జ్యోతిరావు పూలే విగ్రహాన్ని మాత్రం ప్రజలకు కనిపించని ప్రదేశంలో ఉంచడం అన్యాయం. ఇది మహనీయుడి పట్ల అవమానం" అని అన్నారు. రాజకీయ నాయకులు వచ్చి పూలమాలలు వేసి వెళ్లడమే తప్ప, విగ్రహం పరిస్థితి గురించి పట్టించుకోవడం లేదని విమర్శించారు. నిజమైన గౌరవం అంటే విగ్రహాన్ని ప్రజల మధ్యలో, మెయిన్ సెంటర్‌లో ఏర్పాటు చేయడమేనని పేర్కొన్నారు. ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకుడు కేసుగాల వెంకటేష్ మాట్లాడుతూ, "జ్యోతిరావు పూలే వంటి మహనీయుడు కోట్లాది ప్రజలకు స్ఫూర్తి. అలాంటి గొప్ప వ్యక్తి విగ్రహాన్ని పక్కకు నెట్టివేసి కనిపించకుండా ఉంచడం సామాజిక న్యాయానికి విరుద్ధం. ఇది కేవలం నిర్లక్ష్యం మాత్రమే కాదు, ఉద్దేశపూర్వక అవమానం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పూలే ఆశయాలను మాటల్లో కాకుండా చర్యల్లో చూపాలని, విగ్రహాన్ని పునర్నిర్మించి ధర్మవరం పట్టణంలోని ప్రధాన కూడలికి తరలించాలని మున్సిపల్ అధికారులు మరియు సంబంధిత యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు రాజు, కేసుగాల వెంకటేష్, ప్రదీప్, గణేష్, నిడిగల్లు ధను, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూలే జయంతి



**వెంకటగిరి ఏప్రిల్ 11 (మనసులో మాట):** తిరుపతి జిల్లావెంకటగిరి పట్టణములోని ఎమ్మెల్యే కార్యాలయం నందు మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళిలు అర్పించారు. జయంతి సందర్భంగా వెంకటగిరి తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులుఅవ్వారుసత్యనారాయణ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే కుల వివక్షత, అంటరానితనం, మహిళలు అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతో ఒక సత్యశోధ సంఘాన్ని ఏర్పాటుచేసి కులవ్యక్తితపై పోరాడారనిపేర్కొన్నారు. ఆయన సేవలును కొనియాడిన పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ పొనుగోటి విశ్వనాథం , వ్యవసాయ మార్కెటింగ్ కమిటీమాజీ ఛైర్మన్ పులుకుల రాజేశ్వరరావు , పట్టణ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బీరం రాజేశ్వరరావు, చలపతి, పట్టణ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి - ఫార్మసిస్ట్ శ్రీవాణి



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్ 11..** గర్భిణీలు పౌష్టికాహారాన్ని తీసుకోవడం వలన ప్రసూతి మరణాలను నివారించడంతోపాటు ఆరోగ్యవంతమైన బిడ్డలను ప్రసవించవచ్చని ఫార్మసిస్ట్ శ్రీ వాణి పేర్కొన్నారు. రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవం పురస్కరించుకుని జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు సరైన ఆరోగ్య సంరక్షణ, ప్రసూతి సేవలు అందించడం, మాతృత్వ మరణాలను రేటును తగ్గించడం పై అవగాహన కల్పించడం ఈ దినోత్సవ లక్ష్యమని అన్నారు. గర్భధారణ సమయం లేదా ప్రసవించిన 42 రోజుల్లోపు సంభవించే మరణాన్ని ప్రసూతి మరణం అంటామని అన్నారు . అంగన్వాడీ కేంద్రాల ద్వారా పేద కుటుంబాలకు చెందిన మహిళలకు పోషకాహారం ఉంచడంతోపాటు ఆరోగ్య విషయాలపై సమగ్రంగా అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. దీంతో చాలా మటుకు శిశు మరణాలు నివారించబడ్డాయని శ్రీవాణి తెలిపారు.



## కార్డెన్ అండ్ సెర్చ్ లో 22 వాహనాలు స్వాధీనం - సీఐ

**వెంకటగిరి ఏప్రిల్ 11(మనస్సులో మాట ):** తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని కుమ్మరి మెట్ట లో శనివారం తెల్లవారుజామున తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాలతో నాయుడుపేట డిఎస్పి సూచన మేరకు కార్డన్ అండ్ సెర్చ్ వెంకటగిరి వలయాధికారి ఏవి రమణ తన సిబ్బందితో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేర నియంత్రణ లో భాగంగా కొమ్మర మిట్ట ప్రాంతంలో 95 గృహాలను తనిఖీ చేయగా 22 ద్విచక్ర వాహనాలకు సరైన పత్రాలు లేకపోవడంతో వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఎవరైనా నేరాల సంబంధించి గంజ్, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్గొనే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే వెంటనే మాకు తెలియపరచాలని తెలియపరచిన వ్యక్తిలా వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎస్సై ఏడుకొండలు, మహిళా ఎస్సై, ఏఎస్ఐ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## దేశ రైతాంగ పోరాటాల దిక్సూచి ఏఐకేఎస్



**తాళ్లరేవు (మనసులో మాట) ఏప్రిల్ 11:** ఆల్ ఇండియా కిసాన్ సభ (ఏ ఐ కే ఎస్) ఏర్పడి 90 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా రైతు సంఘం జెండా ఆవిష్కరణ పిలుపులో భాగంగా తాళ్లరేవు మండలం జార్జీపేట గ్రామ పంచాయతి కోనేరు సెంటర్ నందు రైతు సంఘం జెండాను సీనియర్ నాయకులు గుత్తుల చిన్నయ్య ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష, కార్యదర్శులు మోర్త రాజశేఖర్, వళ్లు రాజబాబు మాట్లాడుతూ ఆల్ ఇండియా కిసాన్ సభ దేశ స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఏర్పడి స్వాతంత్ర్య పోరాటంలో రైతులను సమీకరించి బ్రిటిష్ వారికి వ్యతిరేకం గాను, జామిందారి వ్యతిరేక పోరాటాలను కలిపి నడిపిందని గుర్తు చేసారు. దేశంలో తెలంగాణ సాయుధ పోరాటం, పున్నప్ర వాయలర్, తెభాగా, వర్లీ ఆదివాసి రైతాంగా పోరాటం వంటి వీరొచిత పోరాటాలు కిసాన్ సభ నడిపిందని వారు కొనియాడారు. అనంతర కాలంలో దేశంలో ఏర్పడిన రైతంగా చట్టాలు, రైతు రక్షణాల్లో కిసాన్ సభ ఎనలేని సేవలు నిర్వర్తించ్చిందని అన్నారు. హరిత విప్లవం, వ్యవసాయ కమిషన్లు, వంటి ఎన్నో సంఘం సాధించ్చిందని తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నల్ల రైతు చట్టాలు వ్యతిరేకం గా దేశ రాజధాని, పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాల్లో కిసాన్ సభ మొక్క వొని పోరాటం నిర్వహించడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇరాన్, అమెరికా, ఇజ్రాయెల్ యుద్ధం అడ్డు పెట్టుకుని దేశ రైతాంగానికి నష్టం చేసె వ్యవసాయ ఒప్పందాలు అమెరికా తో చెసుకుందని ఫలితం రాబోయే రోజుల్లో దేశ రైతాంగం పండించె అనేక రకాల పంటలు పండిం చకుండా దిగుమతులు కు అనుమతులు ఇస్తూ చట్టాలు చేస్తున్నారని ఫలితం గాపంటలు పండించే రైతాంగం ఉపాధి కోల్పోయి నిరుద్యోగులుగా మారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కూడా విదేశీ కంపెనీలపై ఆధారపడి పరిస్థులకు నెట్టబడతారని తెలియచేసారు. వీటన్నిటిని ఎప్పటికప్పుడు రైతాంగానికి తెలియచేసి చైతన్య పరచడం లో కిసాన్ సభ ముందు ఉందని కొనియాడారు. 90 సంవత్సరాలు పూర్తయినా నేపథ్యంలో రకరకాల కార్యక్రమాల ద్వారా రైతాంగం లో ఈ సంవత్సరం ప్రచారాలు నిర్వహించడం జరుగుతుందని రాజశేఖర్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# అణగారిన వర్గాలకు వెలుగునిచ్చిన మహనీయుడు పూలే



కోవూరు, ఏప్రిల్-11(మనసులో మాట): మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి, తెలుగుదశం పార్టీ ఇందుకూరుపేట మండల బి.సి సెల్ అధ్యక్షులు మరియు గౌడ సంఘ నాయకుడు మారుబోయిన జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ, బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహోన్నతుడు సామాజిక సమానత్వానికి మార్గదర్శి విద్యతో అణగారిన వర్గాలకు వెలుగునిచ్చిన మహనీయుడు జ్యోతిరావు పూలే కి ఘన నివాళులు, సామాజిక అసమానతలను ప్రశ్నించి, అణగారిన వర్గాల మరియు మహిళల హక్కుల కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే విద్య లేకపోతే జ్ఞానం నశిస్తుంది; జ్ఞానం లేకపోతే నీతి నశిస్తుంది; నీతి లేకపోతే అభివృద్ధి నశిస్తుంది; అభివృద్ధి లేకపోతే సంపద నశిస్తుంది; సంపద లేకపోతే శూద్రులు (వెనుకబడిన వర్గాలు) నాశనమవుతారు "స్త్రీ విద్య మరియు పురుషుల సమానత్వానికి పునాది వేసిన తొలి భారతీయ నాయకుడు". మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా నిజమైన సత్యాన్ని అన్వేషించిన ఆలోచనాపరుడు". "కుల వివక్షకు, సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా నిర్భయంగా పోరాడిన నిప్పుకణిక". 1848లో పూణేలో బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు. వితంతువుల కోసం మరియు అభాగ్యులైన పిల్లల కోసం అనాథాశ్రమాలను స్థాపించారు. వేలమంది సాక్షిగా మహాత్మాలి బిరుదును పొందారు. ఈ రోజు మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతిని మన నెల్లూరు కలెక్టర్ ఆఫీసు ప్రాంగనంలోని తిక్కన భవనంలో వివిధ కులసంఘ నాయకులతో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనేక మంది వక్తలు రాష్ట్ర ముదిరాజు కన్వీనరు పి.ఎల్ రావు గారు కూడ మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఛీఫ్ అతిథిగా హాజరైన గౌరవ రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు గారు మాట్లాడుతు నెల్లూరులోని బీ.సి భవనము 2026 సంవత్సరం ఆఖరులో బీ.సి భవనం ప్రారంభిస్తామని వేదిక సాక్షిగా హామీ ఇచ్చారు. గౌరవ మంత్రివర్యులు నారాయణ గారు కూడ బీ.సి భవనానికి కోటి రూపాయల చెక్ ఇచ్చినారు. రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు కూడ కోటి రూపాయల విరాళం ప్రకటించారు. అదే విధంగా జాతీయ బీ.సి సంక్షేమ సంఘం అధ్యక్షుడు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గారు కూడ కోటి 20 లక్షలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా బీ.సి వెల్ఫేర్ ఆఫీసర్ గౌరవ వెంకటలక్ష్మీ మేడం గారు మరియు బీ.సి వెల్ఫేర్ ఈడీ నిర్మలదేవి గారు మరియు మాజీ జెడ్.పి ఛైర్పర్సన్ చెంచలబాబు యాదవ్ గారు మరియు మాజీ వీ.ా.జ బోదాటి రాదయ్య గారు మరియు వివిధ కులసంఘ నాయకులు పాల్గొన్నారు. జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ మన కూటమి ప్రభుత్వం రాష్ట్రం అంతటా ప్రతి జిల్లా హెడ్ క్వాటర్లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా జరిపినందుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు డిప్యూటీ సీ.ఎం పవన్ కల్యాణ్ గారికి మరియు ఐ.టీ శాఖా మంత్రి నారా లోకేష్ గారికి ధన్యవాదాలు తెలిపినారు.

# కార్మిక వర్గ పోరాటాలను రాజకీయ మార్పు దిశగా మార్చాలి

**- ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్...**

**- జ్యోతిరావు పూలే పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్దాం - ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటసుబ్బయ్య..**

**- ఏఐటీయూసీ కాకినాడ జిల్లా మహాసభ సందర్భంగా కార్మిక మహా ప్రదర్శన...**



**కాకినాడ (మనసులో మాట) ఏప్రిల్, 11..** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు మూలంగా కార్మిక వర్గం తీవ్ర నిరాశలో ఉందని ఇటువంటి నేపథ్యంలో కార్మికవర్గ పోరాటాలను ఉదృతం చేయాలని ఆ పోరాటాలను రాజకీయ మార్పు దిశగా మార్చాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ పిలుపు నిచ్చారు. శనివారం ఉదయం స్థానిక సూర్యరాయ కళ్యాణ మండపంలో ఏఐటియుసి కాకినాడ జిల్లా ప్రథమ మహాసభ జరిగింది. అంతకముందు స్థానిక భానుగుడి సెంటర్ నుండి ప్రారంభమైన టూ టౌన్ బ్రిడ్జి, మెయిన్ రోడ్, అపోలో, ఎల్ఐసి, కల్పనా సెంటర్ మీదుగా సూర్య కళామందిర్ కు చేరుకుంది. అనంతరం ఏఐటీయూసీ పతాకాన్ని ఏఐటియుసి సీనియర్ నేత పెద్దరెడ్ల సత్యనారాయణ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభకు అధ్యక్ష వర్గంగా బొబ్బిలి శ్రీనివాసరావు,టి. అన్నవరం, కసింకోట కిషోర్ కుమార్ వ్యవహరించారు.

అంతకుముందు సామాజ వర్గాల ఉద్యమ నేత జ్యోతిరావు పూలే 200 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది. ముందుగా రావుల పల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ మోడీ కార్మిక వ్యతిరేక విధానాల నశించాలని కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోసం తక్షణమే రద్దు చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు 26 వేల రూపాయలు మంజూరు చేయాలని ఆయన అన్నారు. హైకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను రెండు నెలలోగా పర్మినెంట్ చేయాలని లేదంటే ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని ఆయన అన్నారు.

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ా. వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలో రాగానే కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని, ఇంటికో ఉద్యోగం ఇస్తామని, నిరుద్యోగ భృతి అమలు చేస్తామని కార్మికులకు వాగ్దానాలు చేశారని కానీ ఏ ఒక్క వాగ్దానం ఇప్పటికీ నెరవేర్చలేదని ఆయన విమర్శించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఏప్రిల్ 26, 27, 28 తేదీల్లో తిరుపతిలో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బీ.వీ.వి కొండలరావు మాట్లాడుతూ నేడు కార్మిక వర్గం క్లిష్టమైన తరుణంలో ఉందని, కాంట్రాక్ట్ వ్యవస్థ బాగా పెరిగిందని, ఉద్యోగ భద్రత లేదని ఇటువంటి తరుణంలో కార్మికులు ఐక్యకారి శరణ పోరాటాలు చేయాలని తిరుపతిలో జరిగే మహాసభల్లో కార్మిక సమస్యలపై భవిష్యత్తు పోరాట కార్యచరణ రూపు దాల్చితామని ఆయన అన్నారు. అనంతరం గత మూడు సంవత్సరాలుగా జరిగిన కార్యకలాపాల రిపోర్టును ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ప్రవేశపెట్టగా మహాసభ చర్చించి ఆమోదించింది. అనంతరం పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించింది ఇంకా

ఈ సభలో కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు తాటిపాక మధు, సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, ఏఐటియుసి నాయకులు తుపాకుల లక్ష్మీనారాయణ, సివిల్ సప్లై హమాలీ నాయకులు తలాటీ వీరబాబు, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ బి స్వామి బాబు, జి జి హెచ్ మధు, కాటవేణి, శివ, ఏఐఎస్ఎఫ్ ఎం నాని బాబు, ఏఐవైఎఫ్ నాయకులు కిరణ్, మహిళ సమైక్య జిల్లా అధ్యక్షురాలు పద్మ తదితరులు ప్రసంగించారు.